# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 11.01.2025 | 24 క్యారెట్లు 87,215.00 | కిలో వెండి 99,899.00 | 32 ℃ | సంపుటి:3 సంచిక:81

www.vishalabharati.com




# ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- నిలిపివేసిన నెట్‌వర్క్ ఆసుపత్రులు
- రూ.100 కోట్ల బకాయి చెల్లింపులకు ఒప్పుకోని తెన్హా
- మొత్తం బకాయిలు చెల్లించాలని డిమాండ్
- 368 ఆసుపత్రులకు దాదాపు రూ.1200 కోట్ల బకాయిలు
- సేవలు నిలిపివేస్తున్న ఆసుపత్రుల ముందు బోర్డులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు శుక్రవారం నుంచి నిలిచిపోయాయి. మొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వైద్య సేవలు నిలిపివేసి ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ప్రస్తుతం తెలంగాణలో కూడా ఆరోగ్యశ్రీ

..మిగతా 2 లో

# పంట వేయకున్నా.. రైతు భరోసా



## వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు

- కలెక్టర్లు ఇకనైనా మారాలి
- కొందరు క్షేత్ర స్థాయికి వెళ్లడంలేదు..
- ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్టాత్మక పథకాలు
- 24 లోగా గ్రామ సభలను నిర్వహించాలి
- అర్హులందరికీ 'రైతు భరోసా' సొమ్ము ఇవ్వండి
- భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా'
- గతంలోని అర్హతలతోనే కొత్త రేషన్ కార్డులు
- ముందుగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

> “ పంట వేసినా, వేయకున్నా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుభరోసా అందుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం నాడు సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

“ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా” అని అన్నారు. “గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు.. ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే

..మిగతా 2 లో



# సంక్రాంతి సందడి.. బస్సులన్నీ ఫుల్‌రష్

- సొంతూళ్లకు పయనమైన నగరవాసులు
- 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతున్న టీజీఎస్ఆర్టీసీ
- హైదరాబాద్–విజయవాడ హైవేపై భారీ రద్దీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సందడి అప్పుడే మొదలైంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో

..మిగతా 2 లో

## ఫార్ములా ఈ రేసు కేసులో

# కేటీఆర్‌పై చర్యలు లేవేం?

## కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు

- ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కేసీఆర్ కప్పం
- లోపాయికారీ ఒప్పందం చేసుకున్న రేవంత్
- అందుకే కేటీఆర్‌ను ఏమీ చేయడం లేదు
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నది హంగామా వ్యవహారమేనన్నారు. శుక్రవారం కరీంనగర్ రైల్వేస్టేషన్ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో సంజయ్ మాట్లాడారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా కోట్ల రూపాయలు విడుదల చేసినప్పటికీ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతున్నారని, ఆ లాభం ఎలా

..మిగతా 2 లో



# నేనూ మనిషినే.. దేవుడిని కాదు

- పొరపాట్లు చేసి ఉండొచ్చు.. దురుద్దేశంతో చేయను
- సాధారణ విద్యార్థినే.. పరీక్షలంటే పారిపోయేవాడిని
- ఎప్పుడూ కంఫర్ట్ జోన్‌లో జీవించలేదు
- మొదటి పాడ్‌కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ

..మిగతా 3 లో

# కేటీఆర్ పై మరో కేసు..

## పోలీసుల ఆదేశాలు పాటించకుండా ర్యాలీ చేశారని అభియోగం

- ర్యాలీ వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయిందన్న పోలీసులు
- బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై మరో కేసు నమోదైంది. ఆయనపై బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల ఆదేశాలు పాటించకుండా ర్యాలీ చేశారని అభియోగం మోపారు. అయితే నిన్న (గురువారం) ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్.. బయటికొచ్చిన తర్వాత ర్యాలీతో తెలంగాణ భవన్ కు వచ్చారు. అయితే అనధికారికంగా ర్యాలీ నిర్వహించారంటూ

..మిగతా 2 లో



# కరెంట్ బిల్లు @ రూ.200 కోట్లు

- బిల్లు చూసి యజమాని షాక్
- హిమాచల్ ప్రదేశ్‌లో ఘటన

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

సాధారణంగా ఏ ఇంటికైనా కరెంట్ బిల్లు ఎంత వస్తుంది. సగటు మధ్య తరగతి కుటుంబాల వారు నెలకు రూ.1000 నుంచి రెండు వేల వరకు కరెంట్ బిల్లు చెల్లిస్తారు. విద్యుత్తు ఉపకరణాలు ఎంత

..మిగతా 2 లో



# రక్తసిక్తమైన రహదారులు

- సూర్యాపేట జిల్లాలో ఘోర ప్రమాదం
- ఆగి వున్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ఐదుగురు వలస కూలీల మృతి..
- జనగామ జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం

..మిగతా 2 లో

# మార్చిలో జనంలోకి కేసీఆర్



- ప్రభుత్వ వైఫల్యాలపై భారీ సభ
- పార్టీ నేతలతో సమాలోచనలు
- ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు
- ఏసీబీ విచారణపై చర్చించిన కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై వివరించిన హరీశ్‌రావు
- న్యాయపరంగా ఎదుర్కొందామన్న కేసీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గత కొన్నాళ్లుగా సైలెంట్‌గా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ త్వరలో ప్రజల్లోకి రాబోతున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాలికి దెబ్బ తగిలినప్పటి నుంచి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్.. తన వద్దకు వచ్చే నేతలతో సమాలోచనలు జరుపుతున్నారు. ప్రజల సమస్యలపై పోరాటానికి వారికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్‌తో శుక్రవారం ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు భేటీ అయ్యారు. 'ఫార్ములా-ఈ' కేసు వ్యవహారంలో గురువారం కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారించిన నేపథ్యంలో.. ఆ సమాచారాన్ని కేసీఆర్‌కు వివరించినట్లు తెలిసింది. ఏసీబీ అధికారులు ఎలాంటి ప్రశ్నలు సంధించారు? వాటికి తాను ఎలా స్పందించిందీ.. కేటీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై పెట్టిన కేసు వివరాలను హరీశ్‌రావు.. కేసీఆర్‌కు వివరించినట్లు తెలిసింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నప్పుడు ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం సాధారణమేనని, న్యాయపరంగా ఎదుర్కొందామని కేసీఆర్ వారితో అన్నట్లు సమాచారం. శుక్రవారం కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కోవ లక్ష్మి, పార్టీ నేతలు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
11.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## సంక్రాంతి సందడి..బస్సులన్నీ ఫుల్‌రష్

తరువాయి భాగం:సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. తెలంగాణలో స్కూళ్లకు నేటి నుంచి సెలవులు ఇచ్చారు. దీంతో సొంతూళ్లకు కుటుంబంతో సహా ప్రజలంతా బయల్దేరారు. హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లడానికి ప్రజలు అర్ధరాత్రి దాటినా ప్రయాణాలు సాగిస్తున్నారు. శని, ఆదివారాలతో పాటు సంక్రాంతి పండుగ కూడా కలిసి రావడంతో ఎలాగైనా ఇంటికి చేరుకోవాలనే ఉద్దేశంతో బస్సుల కోసం జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్, ఆరాంఘర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి నుంచి వెళ్తున్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఇప్పటికే టీజీఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపింది. రేపటి నుంచి మూడు రోజులు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున అందుకు అనుగుణంగా బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నది. పండుగలకు స్వస్థలాలకు వెళ్లడం కోసం కుటుంబసభ్యులతో కలిసి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు సీట్ల కోసం ఎగబడుతున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



శుక్రవారం నాడు టిఎన్ఆర్ గ్రూపు సంస్థల అధినేత టి నరసింహారావు గారికి విశాల భారతి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసిన విశాల భారతి డైరెక్టర్ మాదారపు అశోక్.

## ఆరోగ్యశ్రీ సేవలు బంద్

తరువాయి భాగం

పథకం కింద అందించే వైద్య సేవలు శుక్రవారం (జనవరి 10) నుంచి నిలిపివేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వెల్లడించాయి. ప్రభుత్వం చెల్లించాల్సిన దాదాపు రూ.1,200 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ తమ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినట్లు తెలంగాణ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తెన్హా) ప్రకటించింది. ఆరోగ్యశ్రీ సేవలను ఎందుకు నిలిపివేయాల్సి వచ్చిందో రోగులకు వివరిస్తూ బోర్డులను కూడా తమ ఆసుపత్రుల ముందు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఆసుపత్రుల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది కూడా రోగులకు ఇదే విషయాన్ని చెబుతున్నారు. దీంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలు, ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొంది. నెట్ వర్క్ పరిధిలోని 368 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీతో పాటు ఈహెచ్ఎస్ (ఉద్యోగులు), జేహెచ్ఎస్ (జర్నలిస్టులు) పథకాల కింద ప్రతి నెలా సుమారు రూ.100 కోట్ల విలువైన చికిత్సలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి ఇప్పటివరకు రూ. 1,030 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ.730 కోట్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగిల్చిన బకాయిలు. ఈ లెక్కన ఈ సంవత్సరానికి సంబంధించి రూ.300 కోట్లు మాత్రమే ప్రభుత్వం చెల్లించినట్లు తెన్హా చెబుతోంది. ఇంకా రూ.1,100 కోట్ల నుంచి రూ.1,200 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందని సంఘం నేతలు తెలిపారు. బకాయిలు చెల్లించకుంటే ఈ నెల 10 నుంచి సేవలు నిలిపివేస్తామని తెన్హా ప్రకటించటంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో శివశంకర్ ఆ సంఘం నాయకులతో గురువారం చర్చలు జరిపారు. రూ.100 కోట్లను టోకెన్ కింద వెంటనే విడుదల చేస్తామని, వచ్చే నెలలో మరో రూ.150 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. దీంతో తెన్హా వెనక్కు తగ్గినట్లు వార్తలు వచ్చాయి.

## కేటీఆర్ పై మరో కేసు..

తరువాయి భాగం

పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ర్యాలీ వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో.. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కేటీఆర్ పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. మరోవైపు గురువారం ఏసీబీ విచారణ అనంతరం ఏసీబీ ఆఫీసు దగ్గర మాట్లాడుతుండగా డీసీపీ అడ్డుకున్నారు. రోడ్డుపై మాట్లాడొద్దని, పార్టీ ఆఫీసుకు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుకోవాలని కేటీఆర్ కు డీసీపీ సూచించారు. ఈ క్రమంలో.. ఇక్కడ మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయమని కేటీఆర్ అన్నారు. అనంతరం.. తెలంగాణ భవన్ కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు.

## కరెంట్ బిల్లు @ రూ.200 కోట్లు

తరువాయి భాగం

ఎక్కువగా ఉన్నా రూ.10 వేల నుంచి 20 వేల వరకు రావచ్చు. ఇక, హోటల్స్, ఫ్యాక్టరీలు, షాపింగ్ మాల్స్ వంటి వాటికి వాటి వాడకాన్ని బట్టి లక్షల్లో కరెంట్ బిల్లు వస్తుంది. అయితే తాజాగా ఓ వ్యక్తి ఇంటికి ఒక నెల కరెంట్ బిల్లు ఏకంగా రూ.200 కోట్లు వచ్చింది . ఆ బిల్లు చూసిన ఇంటి యజమాని షాకయ్యాడు. వెంటనే సంబంధిత ఎలక్ట్రిసిటీ బోర్డును సంప్రదించాడు. హిమాచల్ ప్రదేశ్ లోని హమీర్‌పూర్ జిల్లాకు చెందిన లలిత్ ధీమాన్ అనే వ్యక్తి చిన్న వ్యాపారం చేసుకుంటున్నాడు. అతడికి స్వంత ఇల్లు ఉంది. అతడికి ప్రతీనెలా రూ.2 వేలకు అటు ఇటుగా కరెంట్ బిల్లు వస్తుంటుంది. గత నవంబర్ నెలలో అతడు రూ.2,500 కరెంట్ బిల్లు చెల్లించాడు. అయితే తాజా డిసెంబర్ బిల్లు మాత్రం అతడికి షాకిచ్చింది. చలిలో కూడా చెమటలు పట్టించింది. ఎందుకంటే అతడికి డిసెంబర్ నెల వాడకానికి సంబంధించి వచ్చిన కరెంట్ బిల్లు అక్షరాలా 210,42,08, 405 కోట్ల రూపాయలు. అంటే ఒక నెల కరెంట్ బిల్లు రెండు వందల కోట్ల పైచిలుకు అన్నమాట. ఇన్ని కోట్ల బిల్లు రావడంతో లలిత్ వెంటనే కరెంట్ బోర్డు ఆఫీస్‌కు బిల్లు పట్టుకుని పరుగు తీశాడు. కరెంట్ ఆఫీస్‌లోని అధికారులు కూడా ఆ బిల్లు చూసి షాకయ్యారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ పూర్తి చేసి అది సాంకేతిక లోపం కారణంగా జరిగిందని తెలుసుకున్నారు. డిసెంబర్ నెల కరెంట్ బిల్లును రూ.4,047గా నిర్ధారించి మరో బిల్లు చేతిలో పెట్టారు. దీంతో లలిత్ కాస్త ఉపశమనం పొంది ఇంటి దారిపట్టాడు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. అయితే ఒక ఇంటికి రెండు వందల కోట్ల బిల్లు రావడం మాత్రం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ బిల్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మార్చిలో జనంలోకి కేసీఆర్

తరువాయి భాగం

లక్ష్మారెడ్డి, బాల్క సుమన్, కార్తీక్‌రెడ్డి తదితరులు కూడా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ నిర్మాణం, బహిరంగ సభ అంశాలు చర్చకొచ్చినట్లు సమాచారం. "ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. తాగు, సాగునీటి సమస్యలు పెరిగిపోయాయి. పరిపాలనా వైఫల్యం కనిపిస్తోంది. మంత్రులు, అధికారులు గురుకుల బాట పట్టిన తర్వాత కూడా వాటిలో సమస్యలు ఇంకా వెలుగులోకి వస్తున్నాయి. వీటన్నింటిపైనా మనం పోరాడాల్సిన అవసరం ఉంది. ఫిబ్రవరి నెలాఖరుకుగానీ, మార్చి మొదటి వారంలోగానీ భారీ బహిరంగ సభ నిర్వహిద్దాం" అని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.





# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- అందేలా కార్యకర్తలు కృషి చేయాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం
- పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి

విశాలభారతి, పాలకుర్తి

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అందుకోసం నాయకులంతా క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు తొర్రూరు మండలం, పట్టణ ముఖ్యనాయకుల సమీక్షా సమావేశం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు, పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్, తొర్రూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంట వేయకున్నా.. రైతు భరోసా

తరువాయి భాగం

అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎస్‌లతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

**26 నుంచి ఆ నాలుగు పథకాలు..**

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున.. ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ఈ నెల 15లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన సన్నాహకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 26 తర్వాత తాను జిల్లాలో పర్యటిస్తానన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఈ నెల 26న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని అన్నారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామ సభల్లోనే వెల్లడించాలన్నారు.

**అనర్హులకు రైతుభరోసా ఇవ్వొద్దు..**

గతంలో రైతుబంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని సీఎం రేవంత్ అన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాకు, మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాలని, అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, వ్యవసాయానికి అక్కరకురాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలని అన్నారు.రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు.

## రక్తసిక్తమైన రహదారులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామ స్టేజీ సమీపంలో ఖమ్మంహైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టైరు పేలి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతిచెందగా, 10మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో భార్యాభర్తలు, ఓ మహిళ, వృద్ధుడు, డ్రైవర్ ఉన్నారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఒడిశాలోని కోరాపూట్ జిల్లాకు చెందిన 32 మంది భవన నిర్మాణ కార్మికులు సొంతూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సులో ఇరుక్కున్న మృతదేహాలను బయటికి తీయించారు. క్షతగాత్రులను సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. రెండు వాహనాలను ప్రొక్లెయినర్ల సహాయంతో పక్కకు తొలగించారు. టైరు పేలడంతో లారీని రోడ్డు పక్కకు నిలిపే సమయంలో లారీ డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు పాటించలేదని తెలుస్తోంది. మంచు కురుస్తుండటం, బస్సు డ్రైవర్ అతివేగంగా రావడంతోనే ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

జనగామ జిల్లాలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇనుప రేకుల లోడ్‌తో ఉన్న డీసీఎం వాహనాన్ని తుఫాన్ వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. అంతా ఒకే కుటుంబానికి చెందినవారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న(45), పేరాల లక్ష్మి(35)లు అక్కడికక్కడ మృతిచెందగా పేరాల ఉషయ్య, లావణ్య, ఉప్పలమ్మ, ముత్యాలు, వంగూరి నరసమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో డోలారోహణ వేడుకలకు హాజరై తుఫాన్ వాహనంలో తిరిగి వెళ్తుండగా అర్ధరాత్రి కొడకండ్ల మండలంలోనిమైదం చెరువుతండా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

## ఫార్ములాఈ రేసు కేసులో కేటీఆర్‌పై చర్యలు లేవేం?

తరువాయి భాగం

వచ్చిందో, ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక అంతర్యమేంటని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నందువల్లనే రేవంత్‌రెడ్డి... కేటీఆర్‌ను ఏం చేయలేకపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు, కేసీఆర్ కుటుంబ అవినీతిపై రాజీలేని పోరు కొనసాగిస్తామన్నారు.ఫార్ములాఈ రేస్ స్కాంలో కేటీఆర్ తీరుపై బండి సంజయ్ ధ్వజమెత్తారు. క్యాబినెట్ అనుమతులు లేకుండా సర్కారు సొమ్మును అప్పనంగా విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదన్నారు. విచారణ పేరుతో అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారంటే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. కేసీఆర్‌తో రేవంత్‌రెడ్డి లోపాయికారి ఒప్పందం చేసుకున్నట్లు అనుమానం ఉందన్నారు. చిట్టినాయుడు అంటూ బూతులు తిడుతున్నా రేవంత్ చర్యలు ఎందుకు చేపట్టడం లేదన్నారు. కేటీఆర్ జైలుకు వెళ్తే బీఆర్ఎస్ నేతలు గొడవ చేయడానికి ఆయనేమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది ఫాంహౌస్ కేసులో డ్రగ్స్‌తో దొరికినా హడావుడి చేసి చివరకు వ్యవహారాన్ని నీరు గార్చారన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ నుంచి వచ్చినోడేనని.. స్కామ్‌లు తెరమీదకు రాగానే ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టి వస్తున్నాడన్నారు.బీఆర్ఎస్ అవినీతి, కేసీఆర్ కుటుంబ బండారాన్ని ప్రజల ముందుంచి తీరుతామన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
11.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు వెళ్లే వాళ్ళు జాగ్రత్త

- ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు తగు జాగ్రత్తలుతీసుకోవాలని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ పట్టణాల నుండి సంక్రాంతి పండుగ సెలవులు వస్తున్న తరుణంలో ఊర్లకు వెళ్లేవారు నగలు డబ్బు బ్యాంకుల్లో భద్రపరుచుకొని వెళ్లాలని ప్రతి ఇంటికి సిసి కెమెరాలు అమర్చుకొవాలని, అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రి వెళ్ళల్లో పోలీస్ వాహనాలు పెట్రోలింగ్ చేస్తూ తిరుగుతుంటాయి వారికీ విషయాలు తెలియపర్చాలని అన్నారు.

# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి




**ఆమనగల్లు, విశాల భారతి :** కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ట్రోఫీ విజేత బహుమతీ ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి ,సినీ నటుడు ప్రభాస్ శ్రీను ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా విన్నర్ మొదటి బహుమతి కడ్తాల్ ఈగల్స్ కు 30,116, రెండవ బహుమతి రన్నరప్ కడ్తాల్ స్మాషర్స్ 20,116 జట్లు అందుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఎర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పూర్తి సహకార కర్త స్పాన్సర్ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ విజయవంతంగా జరిగిందని, ఈ యొక్క టోర్నీ గూడూరు నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించడం చాలా సంతోషంగాందన్నారు.. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభలతో మెడల్స్ రాబట్టుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ను నిర్వహించిన యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, ఇదే రీతిలో పోటీలను కొనసాగించాలని అన్నారు. టోర్నమెంట్ దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు .ఈ కార్యక్రమం లో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్య నాయక్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల పార్టీ అధ్యక్షుడు బీఛ్యా నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మ నాయక్, బిసి సంక్షేమ మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్, బటర్ ఫ్లై సిటీ ఈడి రమేష్, బీసీ సంక్షేమ నాయకులు పాలాది ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కడ్తాల్ పట్టణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వడ్డే రాజు, నాయకులు జహంగీర్ అలి, సత్యం యాదవ్, జంగీర్ బాబా, యాదగిరి రెడ్డి, మంకీ శ్రీను, కదారి రమేష్, సిద్ధిగారి దాసు, గణేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఆర్గనైజర్స్ సన్నీ అనీల్ గౌడ్, దేవేందర్ గౌడ్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, చెగురి మహేష్, సంతోష్ , మూడ రవి, ఇమ్రాన్ బాబా, అశోక్ రెడ్డి, కుకుట్ల మహేష్, హర్ష మరియు గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## యువతకు వివేకానందుడు స్ఫూర్తి

- పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, విశాల భారతి :** యువత స్వామి వివేకా నందను స్ఫూరిగా తీసుకుని ముందుకు సాగాలని సంఘ సేవకులు పాపిశెట్టి రాము పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామాజిక తెలంగాణ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాము మాట్లాడుతూ యువత చేతు ల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జేఎసి చైర్మన్ రాజు, బిసి సంఘం సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, ఎఎంసి మాజీ డైరక్టర్ రమేష్, విద్యార్థి నాయకులు బిక్కి, యాదగిరి, రాజు, శివ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన కృష్ణ నాయక్

**ఆమనగల్లు, విశాలభారతి :** నాగార్జున సాగర్ లో ఎస్టి కార్పొరేషన్ చేర్మెన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ట్రైకట్రైబల్ వేల్ఫుర్ డిపాటిమెంట్ ఆధ్వర్యంలో గిరిజన సాధికారిత శిక్షణ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసారీ సీతక్క పాల్గొన్నారు. అందులో భాగంగా ఎస్టీ సెల్ రాష్ట్రనాయకులు వడిత్యవత్ కృష్ణనాయక్ సీతక్క ను మర్యాద పూర్వకంగా కలిశారు



## విశాల భారతి క్యాలెండర్ ఆవిష్కరించిన తాహసిల్దార్

**సైదాపూర్, విశాల భారతి :-** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం విశాల భారతి నూతన క్యాలెండర్ ను తహసిల్దార్ దూలాం మంజుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ అతీత కాలంలోనే అనేక మంది పాఠకులను ఈ పత్రిక సొంతం చేసుకుందన్నారు. పాఠకుల నుండి విశిష్ట ఆదరణ పొందుతున్న విశాల భారతి తెలుగు దిన పత్రికకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసిల్దార్ నాగార్జున గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రదీప్,శివ,జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్,రవీందర్,శరత్ కంప్యూటర్ ఆపరేటర్ రాము,రాధిక,మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

- రంగురంగుల ముగ్గులు,అట పాటలతో అలరించిన విద్యార్థులు

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ లోని ఉన్నటువంటి పాఠశాలల్లో మకర సంక్రాంతి సందర్భంగా రంగురంగుల ముగ్గులతో ఆటపాటలతో అలరిస్తూ ఘనంగా వేడుకలను నిర్వహించినట్లు మెగా సిటీ ప్రిన్సిపల్ వాసు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారతీయ సాంస్కృతి తెలుగు రాష్ట్రాల సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయవలసిన భాద్యత తల్లిదండ్రుల పైన ఉందని తెలిపారు, మెగా సిటీ స్కూల్ లో మకర సంక్రాంతి సందర్భంగా శుక్రవారం నాడు సంబరాలు చేయడం జరిగింది అని ముగ్గుల పోటీలు, పతంగులను ఎగరవేయడం జరిగిందని ప్రిన్సిపాల్ వాసు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ స్వాతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




కెనరా బ్యాంక్ నారాయణగూడ సర్కిల్ ఆఫీస్ లో సునీల్ కుమార్ డీజీఎం , వినోద్ కుమార్ గోల్డ్ అప్రైజర్ సెక్షన్ ఆఫీసర్ , రాజేశ్వరి మేనేజర్ చేతుల మీదగా ఉత్తమ గోల్డ్ అప్రైజర్ గా దారోజు అశోక్ చారి,పాండు చారి ఉత్తమ అవార్డు తీసుకున్నారు

## వికాస్ ఫార్మసి కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

- ఫార్మసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు
- రాష్ట్ర ఫార్మసీ కళాశాల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే.రామదాసు




**సూర్యాపేట, విశాలభారతి** 20 ఫార్మసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, గత 20 సంవత్సరాలుగా వికాస్ ఫార్మసీ కళాశాల ఎంతో మంది విద్యార్థులను విదేశాలకు పంపించిందని రాష్ట్ర ఫార్మసి కళాశాల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే. రామదాసు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయని గూడెం గ్రామం వద్ద గల వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ మొదటి సంవత్సరం బి ఫార్మసీ, ఫార్మా డీ విద్యార్థుల ప్రెషర్స్ డే కార్యక్రమాలు శుక్రవారం అట్టాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కే.రామదాసు మాట్లాడుతూ 2004 లో సంవత్సరంలో ప్రారంభమైన వికాస్ ఫార్మసీ కళాశాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లారని చెప్పారు. గత వారం 2004 2008 పూర్వ విద్యార్థుల బ్యాచ్ విద్యార్థులు వికాస్ కళాశాలకు వచ్చి తాము సాధించిన విజయాల గురించి, స్థిరపడిన విశేషాల గురించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సాదినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి వికాస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు సాధించిన విజయాల గురించి నివేదిక రూపంలో చదివి వినిపించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆడేపు రమేష్ మాట్లాడుతూ వికాస్ ఫార్మసీ కళాశాల రాష్ట్రంలోనే 123 ఫార్మసీ కళాశాలతో పోలిస్తే మొదటి 10 ర్యాంకుల్లోనే స్థానాన్ని నిలబెట్టుకున్నదని అన్నారు. మైసూర్ లోని జెఎస్ ఎస్ ఫార్మసీ కళాశాలతో పాటు దేశ విదేశాల్లోని వివిధ ఫార్మసి కళాశాలతో వికాస్ ఫార్మసీ కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, అధ్యాపకులు నీలమ్మ,స్వరూప రాణి, పరిపాలనదికారి డి. వినయ్ కుమార్, నటేష్, నవీన్ కుమార్, మహేష్, భవాని, శైలజ, సుజాత, శ్రీలత, ఫర్హీన్, శృతి, మల్లె లత, లిథియ, ప్రియతమ్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రెషర్స్ వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు బాలులు మిస్సింగ్

- ఆ పిల్లలు తిరుపతి లో ఉన్నట్టు గా గుర్తించిన సీఐ

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు బాలురు మిస్సింగ్ అయినట్లు తెలిపిన ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ కు చెందిన బుద్ధపూరి శ్రీ చరీత్ 12 సం "లు కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్నాడు, బంజారా కాలనీకి చెందిన అప్పా చరణ్ 13 సం "లు హయత్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు, శాంతినగర్ కు చెందిన కార్తీక్ (13) అనే మరో బాలుడు ముగ్గురు స్కూల్ కు వెళ్తున్నామని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి సాయంత్రనికి ఇంటికి రాక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు చదువుకుంటున్న స్కూలుకు వెళ్లి ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో ఆందోళనకు గురైన పిల్లల తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు. పిర్యాదు అందిన వెంటనే స్పందించిన సీఐ నాగరాజు గౌడ్ ప్రత్యేక బృందాలతో విద్యార్థులను వెతికే ఏర్పాటు చేపట్టారు, వెతుకులాటలు భాగంగా విద్యార్థులు తిరుపతిలో ఉన్నట్లు గుర్తుంచి అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం తెలిపారు వారిని క్షేమంగా స్టేషన్ ఆధీనంలో ఉంచారని వారిని నేడు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకు వస్తున్నారని తెలిపారు.

## నేనూ మనిషినే.. దేవుడిని కాదు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** తానూ మనిషినేనని.. దేవుడిని కాదని, పొరపాట్లు చేసి ఉండొచ్చు కానీ దురుద్దేశంతో మాత్రం తప్పులు చేయనని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జెరోడా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో మోదీ మొదటి పాడ్‌కాస్ట్ శుక్రవారం విడుదలైంది. ఇందులో తన బాల్యం, రాజకీయ జీవితం, అనుభవాల గురించి మోదీ మాట్లాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా గతంలో తాను చేసిన వ్యాఖ్యల గురించి మోదీ స్పందిస్తూ.. 'నేను సున్నితంగా మాట్లాడలేదు. తప్పులు జరుగుతాయి. నేనూ మనిషినే, దేవుడిని కాదు' అని అన్నారు. గోద్రా ఘటనలో మృతదేహాలు చూసి చాలా భావోద్వేగానికి గురయ్యానని, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నందుకు అదుపు చేసుకున్నట్టు చెప్పారు. తనకు అమెరికా వీసా ఇచ్చేందుకు నిరాకరించడం దేశానికి, ఎన్నికైన ప్రభుత్వానికి అవమానంగా భావించానని గుర్తుచేసుకున్నారు.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలపై స్పందిస్తూ.. 'మనలో ద్వంద్వ నీతి లేనందున ప్రపంచం మనల్ని విశ్వసిస్తోంది. శాంతి వైపు, తటస్థంగా మేము ఉంటామనే మాట రష్యా, ఉక్రెయిన్, ఇరాన్, పాలస్తీనా, ఇజ్రాయెల్‌లో చెప్పాను. వారికి నాపై నమ్మకం ఉంది.' అని వ్యాఖ్యానించారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు కలిసిన యువమోర్చా నాయకులు



**కూకట్ పల్లి విశాలభారతి:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం నాడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్ యువమోర్చా నాయకుడు ప్రణవ్ లు రాజేశ్వర రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని బహుకరించి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చోరీ

**బాల్కొండ,విశాలభారతి**

ప్రభుత్వ పాఠశాలలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం భీమ్‌గల్ పట్టణంలోని బాపూజీ నగర్ కాలనీలోని ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్కూల్ లోపలికి ప్రవేశించి ట్యాబ్,బియ్యం (25 కిలోలు),భోజనం చేసే నాలుగు సామగ్రిలను దొంగిలించారని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.



## బాలు యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి,విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పాపిరెడ్డి నగర్ డివిజన్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బాలు యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన బాలు యాదవ్ కు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పాపి రెడ్డి కాలనీ అభివృద్ధితోపాటు, భాజపా పార్టీ పటిష్టతకు పార్టీని బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు.రానున్న గ్రేటర్ ఎన్నికల్లో భాజపా పార్టీ సత్తాను చాటాలని అందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, మురళి,రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేల ఇవ్వాలి

- లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి
- వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల డిమాండ్



**సూర్యాపేట, విశాల భారతి**

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ములకల పల్లి రాములు, మట్టిపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఎం సిపిఐ యు) రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన ఏడాదికి 12,000 హార్దిక సహాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితో పాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఏమాత్రం సరిపోవు అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, నల్ల మేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, నాయకులు కేశగాని భద్రయ్య, వెలుగు మధు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 18న 2 ఐఎఫ్టియుల విలీన సభను జయప్రదం చేయండి

- గంట నాగయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి

**సూర్యాపేట, విశాల భారతి**

దేశంలో ఉన్న ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించడానికి రెండు ఐ ఎఫ్ టి యు లు విలీనం అవుతున్నాయని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు విలీన సభ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట నాగయ్య, దాసరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక హక్కులు, చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పచెప్పుతూ పెట్టుబడిదారుల ఆస్తులను మరింత పెంచడానికి పాలకులు దోహదపడుతున్నారని అన్నారు. శాశ్వత పనులలో కూడా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ చట్ట బద్ధ హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. తాత్కాలిక కార్మికులను నియమించుకుంటూ వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ శ్రమకు తగిన వేతనం చెల్లించడం లేదని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల తీవ్రత హక్కుల పై దాడి దేశంలో పెరుగుతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కుల కు ఉరితాళ్ళుగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెండు ఐఎఫ్ టి యు విలీనం కావడం చారిత్రాత్మకమైనదని, దేశంలో బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, హమాలీ యూనియన్ నాయకులు ఒగ్గు ఎంకన్న, చంద్రశేఖర్, వెంకన్న , పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**బాల్కొండ,విశాలభారతి**

భీమ్‌గల్ మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి ఆహుతులను అలరించారు.గాలిపటాలను చేతులు తెగడం వంటి ప్రమాదాలు జరుగకుండా చైనా దారాలతో కాకుండా దేశవాళీ దారాలతో మాత్రమే ఎగురవేయాలని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షఫీ సూచించారు.అనంతరం ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కరెస్పాండెంట్ డాక్టర్ షఫీ చేతుల మీదుగా మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.పండుగ సందర్భంగా డాక్టర్ షఫీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సన,ప్రిన్సిపాల్ రాధా కృష్ణన్ నాయర్,ప్రైమరీ ఇంచార్జి బిను,ఏ ఓ ప్రకాష్,పిఈటి ప్రశాంత్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవలు అభినందనీయం

- జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ మహేంద్ర కుమార్ రెడ్డి

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఎల్.సి.ఐ.ఎఫ్ ఏరియా లీడర్ లయన్ ఎస్ నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మీల్స్ ఆన్ వీల్స్ వెహికలతో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ అద్భుతంగా వినియోగిస్తున్న క్లబ్బులలో ఆమనగల్ క్లబ్ ఒకటని, ప్రతివారం సభ్యుల జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా ఈ వెహికలను ఉపయోగించి హంగర్ రిలీఫ్ కార్యక్రమాన్ని క్లబ్బు నిర్వహించడం సంతోషదాయకమని చెప్పారు. జిల్లాలోని క్లబ్బులలో అత్యున్నతంగా అధిక సంఖ్యలో సేవా కార్యక్రమాలు కంటి వైద్య శిబిరాలు, మెగా వైద్య శిబిరాలు నిర్వహించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ముందువరుసలో ఉన్నదన్నారు. దాదాపు 300మందికి అన్నదానం చేయడం జరిగిందన్నారు. క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వైస్ గవర్నర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మహేష్, కోశాధికారి నర్సింహా, సీనియర్ సభ్యులు జూలూరు రమేష్, దూదే రాజేందర్ యాదవ్, లియో తరుణ్, జల్కం రమేష్, దాసు శ్రీనివాస్, రాజు, పిఆర్ఓ పాషా, కందుకూరు సభ్యులు జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తిగా ఉన్న భవనాలను వెంటనే పూర్తి చేయాలి

- బిఆర్ఎస్ భారీ ర్యాలీ

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కన్వీనర్ పత్య నాయక్ కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్యా నాయక్ మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జూనియర్ కళాశాల భవనానికి రెండు కోట్ల 50 లక్షల రూపాయలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి నాలుగు కోట్ల 50 లక్షలు కల్వకుర్తి మాజీ జైపాల్ యాదవ్ మంజూరు చేయించి పనులను ప్రారంభించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 13 నెలలు కావస్తున్న వాటిని పట్టించుకోపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి జూనియర్ కాలేజీ భవనాన్ని,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును వినియోగంలోకి తేవాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, నాయకులు సయ్యద్ ఖలీల్, కమటం వెంకటయ్య ఎనుముల రమేష్, వస్పుల సాయిలు, శ్రీను, సురేందర్ రెడ్డి, దేరంగుల వెంకటేష్, రమేష్ నాయక్, సైదులు గౌడ్, వడ్డెమోని శివకుమార్, రమేష్ నాయక్, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్,నాగిళ్ళ జగన్,లండం యాదయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, దార యాదయ్య, శివ, బయ్య దేవేందర్, గణేష్‌నాయక్ తదితరులు ఉన్నారు

## గ్యాడ్జెట్ జోన్ లో తక్కువ ధరలకే మొబైళ్లు



**కోదాడ, విశాలభారతి:**

కోదాడ పట్టణంలోని ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాడ్జెట్ మొబైల్ జోన్ షో రూమ్ ను కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ వంటి ప్రముఖ నగరాలకు ధీటుగా మొబైల్స్ తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు తక్కువ ధరకే వినియోగదారులకు అందించేలా కోదాడలో షో రూమ్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు కొల్లువాసు, అలీమ్ లను అభినందించారు. అనంతరం షో రూమ్ లో వస్తువులు కొనుగోలు చేసిన వినియోగదారులకు మొబైల్స్ లను అందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలుపై ప్రత్యేక డిస్కౌంట్లతో ఆఫర్లు ఉన్నాయని సులభ వాయిదాలలో తమ షో రూమ్ లో లభిస్తాయని వినియోగదారులు ఇట్టి i అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షమ్మి, ఉద్దండు, తాజుద్దీన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ, విశాలభారతి:**

వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం,
11.01.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




# ఎయిర్ పోర్ట్ రాకతో మారనున్న జిల్లా రూపురేఖలు

- కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక
- 20 న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల వెల్లడి



**కొత్తగూడెం, విశాలభారతి:**

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తద్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధి లోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు

## విశాలభారతి క్యాలెండర్ ఆవిష్కరణ



**బాల్కొండ, విశాల భారతి:**

విశాలభారతి దినపత్రిక 2025 క్యాలెండర్ ను శుక్రవారం భీమ్‌గల్ మండలం తహశీల్దార్ మహమ్మద్ షబ్బీర్ ఆవిష్కరించారు. డిజిటల్ రంగంలో విశాలభారతి దినపత్రికది ప్రత్యేక స్థానం అని ఎమ్మార్వో షబ్బీర్ అన్నారు. ప్రజ సమస్యలను వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయ గౌడ్, సినియర్ అసిస్టెంట్ సృజన,భగేష్‌పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

- తాడిపర్తి, మేడిపల్లి, నానక్ నగర్, కురుమిద్ద నాలుగు గ్రామాల రైతులకు నష్టపరిహారం
- భూములు కోల్పోయిన రైతుకు ఎకరాకు 121 గజాల ప్లాటు
- వివరాలు వెల్లడించిన యాచారం తహసిల్దార్ అయ్యప్ప





**ఇబ్రహీపట్నం,విశాలభారతి:**

గ్రీన్ ఫార్మా సిటీ ఏర్పాటు ప్రక్రియలో బాగంగా భూములు కోల్పోయిన రైతులకు మంజూరైన ప్లాట్ల జాబితా వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వెల్లడించినట్లు యాచారం తహసిల్దార్ అయ్యప్ప శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని తాడిపర్తి, మేడిపల్లి, నానక్ నగర్, కురుమిద్ద నాలుగు గ్రామాల రైతులకు నష్టపరిహారం క్రింద ప్రతి రైతుకు ఎకరాకు ఒక ప్లాట్ (121గజాలు) ఇచ్చేందుకు జాబితాలను రూపొందించామని ఇందుకు సంబంధించిన జాబితాల వివరాలను గ్రామ పంచాయితీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ ల యందు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్లాట్ల కేటాయింపుపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలున్నా సంబంధిత మండల కార్యాలయంలో , ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల సమర్పణ అనంతరం వాటిని పరిశీలించి అనంతరం త్వరలోనే లబ్ధిదారులకు ప్లాట్లు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ తో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మేడిపల్లిలో 160, కురుమిద్దలో 1240, నానక్ నగర్ 359, తాడిపర్తి 545 మంజూరయ్యాయని మొత్తం 3745 ప్లాట్లు జాబితాలలో ప్రకటించినట్లు పేర్కొన్నారు.




# భారతదేశం సంప్రదాయాలకు మూలం

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రీ విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా సంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు, వివిధ కలాకృతులను తీర్చిదిద్దారు. క్రికెట్ పోటీలను సైతం విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం భోగిమంటలు వేసి దాని చుట్టూ తిరుగుతూ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు నృత్యం చేసి అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూరి రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికి మరువరాదని, భారతదేశం అన్ని దేశాల సంప్రదాయాలకు మూలమని కొనియాడారు. డిగ్రీ ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు, ఇంటర్ ప్రిన్సిపాల్ దయాకర్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- నూతన పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేద్రంలోని వలిగొండ రోడ్డులో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వచ్చిన సందర్భంగా పూర్ణ కుంభంతో మంగళ వాయిద్యాలతో వేద పండితుల తో ఘన స్వాగతం పలకడం జరిగింది. తదంతరం శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నూతన కమిటీ అధ్యక్షుడుగా నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్, సంస్కృతిక కార్యదర్శి ఎలక రాజు మల్లేష్, ఉపాధ్యక్షుడు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉదరి శ్యామ్, ఉష్కావుల శ్రీనివాస్, కోశాధికారిగా కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తూర్పునూరు నరసింహ, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శి గట్టు పవన్, అనంతుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

- శ్రీ అంజలి స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి

**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండల కేంద్రంలోని శ్రీ అంజలి స్కూల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు ముగ్గుల పోటీలు పెట్టారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని నేరేడుచర్ల శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సంపద సంస్కృతి సంప్రదాయాలని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వీరాంజనేయులు, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గుడి చైర్మన్ సందగల్ల సతీష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని శ్రీ ముత్యాలమ్మ గుడి చైర్మన్ సందగల్ల సతీష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి శాలువా కప్పి సన్మానించి,కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# యువజన ఉత్సవాలలో నెల్లికుదురు విద్యార్థుల ప్రతిభ

**నెల్లికుదురు-విశాల భారతి**

కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నాడు ఉమ్మడి వరంగల్ స్థాయిలో యువజన ఉత్సవాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణల నుండి బహుమతులతో పాటు ప్రశంసలను అందుకున్నారు. జూనియర్ విభాగంలో దేశభక్తి గేయ రచనలో ప్రథమ బహుమతి జి. మాధవి, డిబెట్ లో బి. నవీన్, జి. అనిత, సోలో సాంగ్ విభాగంలో యశ్వంత్ ద్వితీయ బహుమతి, పోస్టర్ పెయింటింగ్ లో సి హెచ్. నరేందర్,గ్రూప్ డ్యాన్స్ లో వైష్ణవి,సభిల,కావ్యశ్రీ, సుస్మిత, శృతి, కల్పనలు తృతీయ బహుమతి, ఎగ్జిబిషన్ లో శ్రావణి,నవ్య, సోమ్మన్నలు ప్రథమ బహుమతిని అందుకున్నారు. బహుమతులు అందుకున్న విజేతలను ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రథమ కనపర్చాలని వాలంటీర్లకు సూచించారు. అధ్యాపకులు చెప్పే విషయాలను జాగ్రత్తగా విని వాటిని వైఫల్యం లేకుండా ఆచరణలో పెట్టాలన్నారు. త్వరలో జరిగే యూనివర్సిటీ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కళాశాలకు మరియు నెల్లికుదురు మండలానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్,కవిరాజ్,మహేందర్ ,నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్, సుధాకర్, రాంమూర్తి, సుభాష్,శ్రీనివాస్,గౌరీ శంకర్,లక్ష్మణ్, ప్రదీప్, సైదా తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పాలకీడు, విశాలభారతి:**

పాలకీడు మండలం బోత్తల పాలెం గ్రామంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎంపీ లాట్స్ ,డిఎంఎఫ్టి, ఎన్ఆర్ జిఎస్ నిధుల నుండి సుమారు 6 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం రోజున మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ ,జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్ లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావ్, పంచాయతీ కార్యదర్శి బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు అత్తి రాంబాబు, మండల నాయకులు అందే రాజు ,కోపరేటివ్ డైరెక్టర్ కీత శ్రీనివాస్, గ్రామ నాయకులు వీరబాబు , రామ నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ అంది శేషగిరి, సూరోజు మదానాచారి, అందే కనకయ్య ,నరేష్,కోదండ రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ లక్ష్మీనరసింహారావు కు సన్మానం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండల కేంద్రంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన వాసవీ క్లబ్ జోన్ చైర్మన్గా ఎంపికైన సందర్భంగా బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ లక్ష్మినర్సింహారావుని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ, సహాయం అంటే ముందు ఉండే లక్ష్మి నర్సింహా రావు ఇప్పటివరకు నేరేడుచర్ల వాసవీ క్లబ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించి,చేసిన సేవలను గుర్తించి,జోన్ చైర్మన్ గా నియమించడం చాలా సంతోషించ దగిన విషయం అని హోర్షం వ్యకం చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, ఇంజమూరి రాజేష్, తకెళ్ళ నాగార్జున, బొజ్జ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, విశాలభారతి:**

ఆశ వర్కర్ల సమస్యల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.డాక్టర్ ఏ ఎస్ ఆర్ నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యేమర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తమ డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తాలని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశా వర్కర్లవి న్యాయమైన డిమాండ్ అని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## బీజేపీ పటాన్ చెరు డివిజన్ అధ్యక్షునిగా నడిపి ఆనంద్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ పటాన్ చెరు 113వ డివిజన్ అధ్యక్షునిగా నడిపి ఆనంద్ రెడ్డి నియామకమయ్యారు. పార్టీ ప్రకటించిన జాబితాలో నడిపి ఆనంద్ రెడ్డికి అవకాశం లభించింది. ఈ సందర్భంగా నడిపి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తనకు డివిజన్ అధ్య క్షునిగా నియమించడంలో సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షు రాలు గోదావరి అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవి బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని, ప్రజా సమస్యలపై పోరాడుతానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేప డుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్ర జలకు వివరించి ప్రతిష్టతను పెంచేందుకు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడాని కి సహకరించిన బీజేపీ జిల్లా టౌన్ నాయ కులకు అందరికీ ఆనంద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## '21వ శతాబ్దాన్ని దేశం ఏలబోతోంది'

- ప్రపంచ దేశాలకు భారతే దిక్సూచి'
- భారతావనికి యువతే ఆస్తి:'
- ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచిగా మారిందని, 21వ శతాబ్దాన్ని దేశం ఏలబో తోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్‌లోని ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 8వ వార్షికో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ 21వ శతాబ్దాన్ని నడిపేందుకు కావాల్సిన శాస్త్ర, సాంకేతిక వి జ్ఞానాన్ని, హ్యూమన్ రిసోర్స్‌ను ప్రపంచానికి భారత్ అందించబోతోందని బాలకిష్టారెడ్డి అన్నారు. దేశంలో 80కోట్లకు పైగా ఉన్న యువత దేశానికి పెద్ద ఆస్తి అని కొనియా డారు. దీంతో భారత్ పట్ల ఆశ, నమ్మకంతో ప్రపంచ దేశాలన్నీ ఎదురుచూస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు సృజనాత్మకత అవ సరమని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని పరిశీలించాలన్నారు. స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహు తులను అలరించాయి. అలాగే పలు క్రీడల్లో ఇంటర్నేషనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధీర్, కరస్పాం డెంట్ రాఘవరెడ్డి, పరీక్షిత్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. రామచంద్రపు రం డివిజన్ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్ ప్రాం గణంలో భారతి నగర్ 111 డివిజన్ పాస్టర్లు, సురక్ష సేవ సంఘం ఆధ్వర్యంలో హోండ్ ఆఫ్ హోప్ ఆశ్రయం వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. 18రకాల రక్త పరీక్షలు, బి.పి, షుగర్, కంటి, దంత, ఈ.సి.జి, ఎక్స్ రే తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో భారతి నగర్ డివిజన్ పాస్టర్లు ప్రశాంత్, జయరాజ్, టిమొతీ, అమృత రావు, శ్యం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎలక్షన్లపై గ్రామ స్థాయిలో సమావేశాలు

**నరసింహులపేట, విశాలభారతి:**

మండలంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనస భ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండలంలోని వంతడుపుల పెద్ద నాగారం, గోపతండ, వస్త్రం తండా, గ్రామ పంచాయతీలలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకుల పలు గ్రామాలలో సమావేశాలు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జనుకుల రమేష్ మాట్లాడుతూ. రాబోయే స్థానిక ఎన్ని కల్లో పట్టు సాధించడం కొరకు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మరియు పెట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామీణ ప్రజలలో ప్రజా స్థాయిలో ప్రచారం చేయడం కొరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలు కొత్త పాత అనే విభేదాలు లేకుండా పార్టీ కోసం అందరూ కలిసి కష్టపడి స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని ప్రథమ స్థాయిలో ఉంచాలని గ్రామ కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, మండల సమన్వాయ కమిటీ కన్వీ నర్ అలువాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు చెర్ర సతీష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృ ష్ణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, దస్రు నాయక్, గుండ గాని వెంకన్న, డప్పు కాటే వెంకన్న, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ, రమేష్, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, దోమల యాదగిరి, గౌని యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు రేఖ అనిల్ కుమార్ యాదవ్, ముఖేష్ ,వీరన్న ,ఉపేందర్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, రఫీ ,సీతారాం నాయక్ ,వెంకట్ రెడ్డి, అశోక్, మధుకర్ రెడ్డి, ప్రవీణ్, మహేష్, చల్లమల్ల వీరన్న, చల్లమల్ల నరేష్, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటి సందర్భంగా వైభవంగా సీతారాముల వూరేగింపు



**పినపాక, విశాలభారతి:**

పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో ముక్కోటి సందర్భంగా శ్రీ సీతారాము లను మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసారు. దర్శించుకొని ఊరేగించారు. గ్రామస్తులు భక్తి గీతాలు పాడుతూ నృత్యలు చేస్తూ వీదులంతా కోలాహలం గా మారాయి. యువకులు జై శ్రీరాం అని నినాదాలు చేస్తూ సీతారాముల శావ మోసారు. బాణసంచా కాల్చడంతో మిరుమిట్లు గొలిపే కాంతులతో ఈ ప్రాంతం సుందరంగా మారింది.





## గీతంలో ఉత్సాహభరితంగా సంక్రాంతి సంబరాలు

- ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు, ఎద్దుల బండి, చెరకు రసం, సంప్రదాయ అరిటాకు భోజనం

**పటాన్ చెరు,విశాలభారతి**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబా ద్ లో శుక్రవారం వార్షిక పంటల పండుగ అయిన మకర సంక్రాంతి ఉత్సవాలను ఉత్సా హభరితంగా, ఆనందంగా నిర్వహించారు. గీతంలోని ఆతిథ్య విభాగం, స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమం మన దేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శి స్తూ, విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాన్ని వెలితీయడం లక్ష్యంగా సాగింది. ఉత్సాహ భరితమైన అలంకరణలు, సాంప్రదాయ ఆటపాటలతో పాటు విద్యార్థులు ఆనంద క్షణాలను అనుభవించే వాతావరణంలో ఈ వేడుకలు సాగాయి. విద్యార్థులు, అధ్యాప కులు, సిబ్బంది తదితరులు రంగు రంగుల సంప్రదాయ దుస్తులతో తరలి రావడంతో ప్రాంగణమంతా వర్ణశోభితమైంది. మన సం ప్రదాయాలను గౌరవించడమే కాకుండా, విద్యార్థుల సృజనాత్మక నైపుణ్యాలకు వెలి కితీసే వేదికగా కూడా ఈ వేడుకలు ఉపక రించాయి. ముగ్గుల (రంగోలి) పోటీ, ఎద్దుల బండి, సహజ పద్ధతిలో చెరుకు రసం వెలికి తీసే పరికరం ఈ ఉత్సవాలలో ప్రధాన ఆక ర్షణగా నిలిచి, పలువురిని ఆకట్టుకున్నాయి. మనదేశమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి, గీతంలో వి ద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కూడా పాల్గొన్న మోకు పందెం (టగ్ఆఫ్ వార్) పోటీలు వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. రుచికరమైన మిఠాయిలు,పొంగల్, సేద తీర్చే చెరకు రసం వంటి వాటన్నింటినీ అరటి ఆకులలో బంతి భోజనంలా వడ్డించడం విశేషం. ఇక విద్యా ర్థులు గాలి పటాలను ఎగరవేయడం, సెల్ఫీలు తీసుకోవడంలో నిమగ్నమయ్యారు. మొత్తం మీద ఈ సంక్రాంతి వేడుకలు విద్యార్థులలో సామూహిక స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ వేడుకలు విద్యార్థులలో సామాజిక భావన, సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందించడానికి తోడ్పడతాయని ఆతిథ్య విభాగం డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులలో ఐకమత్యాన్ని చాటడానికి, మన ఘన వారసత్వాన్ని గౌరవించడానికి, మొత్తంగా అవన్నీ శాశ్వత జ్ఞాపకాలుగా నిలి చిపోవడానికి వీలుకల్పించాయన్నారు.



## 'హైడ్రా అధికారులు మాసాబ్‌చెరువును కాపాడాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్‌లోని మాసాబ్‌చెరువు పరి రక్షణకు హైడ్రా అధికారులు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని పరిరక్షణ సమితి నేతలు కోరారు. మాసాబ్‌చెరువు పరిసర ప్రాంతాలను శుక్రవారం పరిరక్షణ సమితి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు ఎఫ్టీఎల్ పరిధి, సర్వే నెంబర్ 205లో నింపిన మట్టిని, చెరువు శిఖంలో వేసిన రోడ్డును వెంటనే తొలగించా లని కోరారు. ఆదిత్యనగర్ ప్రాంతంలో నివా సముంటున్న ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన సమయంలో తమకు సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఆ సమయంలో తాము ఉంటే చెరువుకు సం బంధించిన పూర్తి సమాచారాన్ని వారికి ఇచ్చేవారిమని తెలిపారు. అలాగే చెరువులో వేసిన విగ్రహాల శిథిలాలను వెంటనే తొలగిం చాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, నాయకులు బోసుపల్లి ప్రతాప్, కౌశికె ఐలయ్య, కొంతం యాదిరెడ్డి, కల్యాణ్‌నాయక్, బొక్క వంశీధ ర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, గుత్తా మహేందర్‌రె డ్డి, రావుల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి



**కొత్తగూడెం, విశాలభారతి:**

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండ టంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రద ర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్ర జలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నా మన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజ లకు అయన పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునా మా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో పోలీసులు చాలా ప్రదేశాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలను ఇన్ స్టాల్ చేశారు.తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు,ఇళ్లు,పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చు కోవాలన్నారు.



## ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి

**నూతనకల్, విశాలభారతి:**

బావసారూప్యత కలిగిన రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టి యు లు ఈనెల 18న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయి. ఈ సందర్భంగా ఐక్యత సభ నిర్వహిస్తున్నట్లు, ఆ సభకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం హాజరుకావాలని ఐఎఫ్ టి యు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ 1978లో గౌహతిలో ఐ ఎఫ్ టి యు ఉన్నతమైన రాజకీయ లక్ష్యంతో,విశాల కార్మిక క్షే త్రంలో ఆవిర్భవించిందని నాటి నుండి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు కార్మిక వర్గపు మౌలిక లక్ష్యాలను విస్మరించి వ్యవహరిస్తున్నాయని ఈ నేపథ్యంలోనే ఐ ఎఫ్ టి యు ఏర్పడి బలమైన విప్లవ కార్మిక ఉద్యమ నిర్మాణం కోసం, విస్తరణకై కృషి చేస్తుందని అన్నారు. నాటు నుండి అనేక ఆటుపోట్ల కు ఎదుర్కొంటూ చీలికలకు కూడా గురైందని, దేశ కార్మిక వర్గం ప్రతి కూల పరిస్థితులలో రెండు ఐఎఫ్ టి యులు విలీనం కానున్నాయని అన్నారు. దేశంలో శాశ్వత స్వభావం కలిగిన పనులలో కూడా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తాత్కాలిక కార్మి కులను వినియోగిస్తూ వారి శ్రమను దోచు కుంటున్నారని, కనీస చట్టబద్ధ హక్కుల ను నిరాకరిస్తున్నారని దీనితో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆటో,హమాలీ కార్మికులు లక్షలా ది మంది ఉన్నారని వీరికి సమగ్రమైన చట్ట బద్ధ హక్కులు కల్పించాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు మూరగుండ్ల మధు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వం పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను అర్హులకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని పాల కుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల కుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మండల,పట్టణ ముఖ్య నాయకు లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులం దరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమ న్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పిం చాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తి రుపతిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్ర సాద్,జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రా జశేఖర్,వివిధ గ్రామాల అధ్యక్షులు,ముఖ్య నాయకులు,మహిళ నాయకురాలు,తదిత రులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
11.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి

- ప్రకటించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి



నిజామబాద్, అదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ రాష్ట్ర నాయకులు సి.అంజిరెడ్డి పేరును ఖరారు అయ్యింది. శుక్రవారం కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షురాలిగా అంజిరెడ్డి సతీమణి గోదావరి అంజిరెడ్డి కొనసాగుతున్నారు. అంజిరెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలో గత ఇరవై ఏళ్లుగా ఎస్ఆర్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అందరి మద్దతుతో గెలిచి పట్టభద్రుల గొంతుకగా నిలుస్తానని అంజి రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

నూతనకల్, విశాలభారతి:



మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మూడ్ మోహన్ నాయక్, శ్రీధర్ నాయక్, దేవేందర్, గొడిశాల లింగన్న, మాచినపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల లింగరాజు యాదవ్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.





## పోరాటయోధుడు పండగ సాయన్న

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- సొంత నిధులతో పండగ సాయన్న విగ్రహం
- రాయిని పల్లిలో ఘనంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం
- భారీ బైక్ ర్యాలీ, మంగళ హారతులతో స్వాగతం పలికిన గ్రామస్థులు

పటాన్ చెరు,విశాలభారతి



నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పాన్ గల్ మండలం రాయిని పల్లి గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహాన్ని ఆయన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండగ సాయన్న పేరు వచ్చిందన్నారు. ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పండగ సాయన్న సేవలను భావితరాలకు తెలియజేయాలని సంకల్పంతో పండగ సాయన్న విగ్రహాలను ఊరూరా నెలకొల్పుతామని.. తెనుగోలా సాయన్నను తెలంగాణ సాయన్నగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాలమూరు యూనివర్సిటీకి పండగ సాయన్న పేరు పెట్టేలా చూడాలని ఆయన దృష్టికి తీసుకుని రాగా అందుకు సానుకూలంగా స్పందించిన నీలం మధు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా,, పగిడాల శ్రీనివాసులు, బెక్కం జనార్ధన్, పండగ సాయన్న వారసులు యాదయ్య, నర్సింలు, సభాధ్యక్షులు శివ ప్రసాద్, దర్గేష్, నాయకులు మమత గౌడ్, పెబ్బేటి మల్లికార్జున్, వెంకటస్వామి, వాకిటి ఆంజనేయులు, చెన్న రాములు, పుట్ట బలరాజు, మెట్టుకాడి శ్రీనివాస్, కృష్ణ, పండగ సాయన్న విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి దంపతులు

ఎల్బీనగర్ ,విశాలభారతి:

వైకుంఠ ఏకాదశి పర్వదినమును పురస్కరించుకొని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పద్మావతి కాలనీలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కవిత. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ భగవంతుని ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పద్మా రెడ్డి, సోమిరెడ్డి, మూర్తి,సుధాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు గౌడ్, చంద్రశేఖర రావు, శ్రీధర్ రావు,కిషన్, కృష్ణా రావు, సికిందర్ రెడ్డి, విఠల్ రెడ్డి, రమేష్,విష్ణు వర్ధన్ రెడ్డి,పవన్ రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరిపై శ్రీ వారి ఆశీస్సులుండాలి

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- శ్రీ రంగాపురం రంగనాయక స్వామిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న నీలం మధు
- శ్రీ రంగసముద్రం రిజర్వాయర్,ఆలయ ప్రాంగణంలోని మ్యూజియం సందర్శన

పటాన్ చెరు,విశాలభారతి

ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ శాంతులతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి ఉత్తర ద్వారం ద్వారా రంగ నాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. నీలం మధు మాట్లాడుతూ విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలి వెళ్లిన ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారన్నారు. వైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వారా దర్శనంతో స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి.. పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. ఆ దేవదేవుడు ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ రంగ నాయక ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయం చుట్టు ఉన్న రంగసముద్రం కొలను చూడమచ్చటగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణలతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకరించే విషయంలో తానెప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం శ్రీ రంగ సముద్రం తో పాటు రిజర్వాయర్ ను, మ్యూజియం ను వారు సందర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,డా.,పగిడాల శ్రీనివాస్, చొప్పరి వెంకటయ్య,నరేష్, పి వెంకటయ్య,ఎం.రఘు, ఆంజనేయులు మూర్తి, కృష్ణయ్య, బిసన్న, కృష్ణ, ఈశ్వరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు

పటాన్ చెరు,విశాలభారతి

వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని..ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం జేపీ కాలనీలో.. సీసాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## 28 కోట్లతో మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 28 కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో సిసి రోడ్డు, యూజీడీలు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలో సైతం అభివృద్ధి పనులకు రూపకల్పన చేశామని తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు విజయవంతం చేయండి

- క్రికెట్ సీనియర్ క్రీడాకారుడు నూకం కృష్ణ

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామంలో నేటి నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొని క్రీడలను విజయవంతం చేయాలని క్రికెట్ సీనియర్ క్రీడాకారుడు నూకం కృష్ణ (అంబ్రోస్) సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వాన్ని పొందొచ్చని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. పోలీసులు అనునిత్యం వివిధ రకాలైన విధులలో నిమగ్నమై ఉంటారని, వాటిని మరచిపోతూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య ఆడాలని కోరారు.

## శాంతి , సౌభ్రాతృత్వం పెంపొందించేవే పండుగలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- తులేకలాన్ లో ఘనంగా ముక్కోటి ఏకాదశి , మదార్ సావుల ఉర్సు

ఇబ్రహీంపట్నం, విశాలభారతి:



ప్రజల మధ్యన ప్రేమ , శాంతి , సౌభ్రాతృత్వం పెంపొందించడానికి పండుగలు దోహదం చేస్తాయని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్ గ్రామంలో మదార్ సావుల దర్గా పునరుద్ధరణ చేసి ఐదేండ్లు పూర్తయిన సందర్భంగా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాంజనేయ దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్గా ఉర్సు ఉత్సవాలు , ముక్కోటి ఏకాదశి వేడుకలు ఒకేరోజు గ్రామస్థులంతా కలిసి వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా హాజరైన వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి మెలిసి గుడి , ధర్గా , చర్చి నిర్మించుకొని మంచి వాతావరణాన్ని తయారుచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గతంలో రాజకీయ కక్షలతో అట్టుడికిన గ్రామం నేడు సామరస్యానికి ప్రతీకగా నిలిచి , అభివృద్ధిలో అగ్రగామిగా ఎదిగిందని చెప్పారు. గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన ఇంటలిజెన్స్ డిజిపి బత్తుల శివధర్ రెడ్డి ఆదర్శంగా యువత అభివృద్ధిలో పాలు పంచుకుంటున్నారని అన్నారు. గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భక్తాంజనేయ దేవాలయం , పోచమ్మ గుడి , మదార్ సావుల ధర్గా లను పునర్నిర్మాణం చేసుకోవడమేగాక , నూతనంగా శివాలయం , చర్చిల నిర్మాణం కూడా జరిగిందని ఆయన వివరించారు. వీటితో పాటు రోడ్లు , ట్యాంకులు , డ్రైనేజీలు , పచ్చదనం , స్మశాన వాటికల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయలు , మిగతా సమయాల్లో అభివృద్ధి అనే మంత్రం యువతకు బోదపడితే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ధర్గా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , జయమ్మ , మాజీ ఎంపిటిసిలు నాగటి నాగమణి , బండ ఎంకమ్మ , సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి , పోలీస్ రామచంద్రా రెడ్డి , యెర్నాగి రవీందర్ , గుజ్జ యాదగిరి , నాగటి నరేష్ , ధర్గా కమిటీ సభ్యులు కలకొండ బాష , జక్కుల నర్సింహ్మా , మల్లేష్ గౌడ్ , సత్తు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

శనివారం,
11.01.2025
హైదరాబాద్



cinema updates



## 'రాజా సాబ్' నుంచి క్రేజీ అప్‌డేట్..

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ చిత్రం ఏప్రిల్ నుంచి తప్పుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా అధికారిక విడుదల తేదిని సంక్రాంతి కానుకగా కొత్త పోస్టర్‌తో ప్రకటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.



## రాయలసీమ నా అడ్డా..

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, పగ్వా జైశ్వల్ కథానాయికలుగా నటిస్తున్నారు.ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకున్న విషయం తెలిసిందే. అయితే రిలీజ్ ట్రైలర్‌ను ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాంఛ్ చేద్దాం అనుకున్నారు. కానీ తిరుమల తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడంతో ఈ వేడుకను వాయిదా వేశారు. దీంతో రిలీజ్ ట్రైలర్‌ను నేడు వదిలింది చిత్రబృందం.



## జిమ్‌లో గాయపడిన రష్మిక..

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం.ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.

## గేమ్ ఛేంజర్ రివ్యూ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. ట్రిపులార్ తర్వాత చరణ్ నుంచి వస్తున్న సినిమా కావడం, ఎన్నో పాత్ బ్రేకింగ్ సినిమాలు అందించిన శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. మరా అంచనాలని గేమ్ ఛేంజర్ అందుకుందా? చరణ్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ చేరిందా? రివ్యూలో చూద్దాం.

**కథ గురించి:**

రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె.సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు. తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయటపడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్యమూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసిన కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.

**కథా విశ్లేషణ :**

ఓ ఐఏఎస్ అధికారికీ, రాజకీయ నాయకుడికీ మధ్య సాగే పోరాటమే గేమ్ ఛేంజర్. గతంలో వ్యవస్థలని ప్రక్షాళన చేసే లార్జర్ దెన్ లైఫ్ కథలని తీసి ప్రేక్షకులు మన్ననలు అందుకున్న శంకర్ గేమ్ ఛేంజర్ కూడా తనదైన శైలిలో కమర్షియల్ ఎలిమెంట్స్ జోడిస్తూ బ్యూరోక్రసీ పవర్ ఏమిటో చూపించాలనే ప్రయత్నం చేశాడు. అయితే ప్రయత్నం కాసేపు కాలక్షేపాన్ని అందించినప్పటికీ చాలా వరకూ శంకర్ పాత సినిమాలని గుర్తు చేస్తూ సాగుతుంది. ముఖ్యమంత్రి సత్యమూర్తి పాత్ర కోణంలో కథ మొదలౌతుంది. ఆ పాత్ర చుట్టూ ఎదో బలమైన ఫ్లాష్ బ్యాక్ వుందని ఆరంభ సన్నివేశాల్లో అర్ధమౌతుంది. నిజానికి ఆ ఫ్లాష్ బ్యాక్ బావుంది. చరణ్ అప్పన్న పాత్రలో కనిపించే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో ఆయన నటన, ఎమోషన్ చాలా వరకూ పండింది. ఇక ప్రధమార్ధంలో చరణ్ ఎంట్రీ ఫైట్ ఫ్యాన్స్ కోసం అన్నట్టుగా వుంటుంది. ఐఎఎస్ అధికారికగా తన విధులుని నిర్వర్తించే మొదటి రెండు ఎపిసోడ్స్ లో శ్రుతి మించిన నాటకీయత కనిపిస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ ముందుగానే ఊహించేదే అయినప్పటికీ సెకండ్ హాఫ్ పై అంచనాలు పెంచింది. సెకండ్ హాఫ్ లో అప్పన్న ఎపిసోడ్ పాసైనట్లుగా.. ఎలక్షన్ ఎపిసోడ్ కుదరలేదు. ఎమోషనల్ గా ఆ ఎపిసోడ్ ఎంతమాత్రం కనెక్టింగ్ గా వుండదు. వ్యవస్థపై సరైన కసరత్తు చేయకుండా ఎదో



కమర్షియల్ గా చూట్టేసిన ఫీలింగ్ కలుగుతుందే తప్పితే ఆ సన్నివేశాల్లో ప్రేక్షకుడు లీనం కాలేదు.

**నటీనటులు నటన :**

అప్పన్న పాత్రలో చరణ్ అదరగొట్టాడు. ఆ పాత్రలో చరణ్ ఎమోషన్స్ బాగా పండాయి. నటనలో చాలా పరిణితి కనబరిచాడు. నత్తి నటించే సందర్భాల్లో చాలా సహజంగా కనిపించాడు. రామ్‌నందన్ లుక్, క్యారెక్టరైజేషన్ డీసెంట్ గా వుంది. తన ఫిజిక్ ని పర్ఫెక్ట్ గా మెంటైన్ చేశాడు. చరణ్ తర్వాత చెప్పకోదగ్గ పాత్ర ఎస్జే సూర్యది. తన యాక్టింగ్ డైలాగ్ డిక్షన్ సీరియస్ గా ఉంటూనే అక్కడక్కగా నవ్విస్తుంటుంది.

**టెక్నికల్ గా:**

తిరు విజువల్స్ లావిష్ గా వున్నాయి. ప్రతి సన్నివేశంలో రిచ్ నెస్ కనిపిస్తుంది. తమన్ నేపథ్య సంగీతానికి మంచి మార్కులు పడతాయి. నేపథ్య సంగీతం సన్నివేశాలపై మంచి ప్రభావం చూపింది. జరగండి, రా మచ్చా పాటలు విజువల్ గా గ్రాండ్ గా వున్నాయి. సాయి మాధవ్ బుర్రా రాసిన మాటలు కొన్ని మెరిశాయి. 'రాజకీయం స్నేహితుడిని ద్రోహిగా చేసింది. అభిమానిని హంతకుడిగా మార్చింది' అనే మాట బలంగా పడింది. విజువల్స్ లో శంకర్ చాలా చోట్ల తన మార్కు చూపించాడు. నిర్మాణం పరంగా దిల్‌రాజు ఎక్కడా రాజీపడలేదు.

**ప్లస్ పాయింట్స్..**

రామ్ చరణ్ నటన

ఫ్లాష్ బ్యాక్, విజువల్ గ్రాండియర్

నిర్మాణ విలువలు

**మైనస్ పాయింట్స్..**

కథలో కొత్తదనం లేకపోవడం

కొరవడిన భావోద్వేగాలు

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.